# చినుకు పడితే రంగురాళ్ల వేట

కర్నూలు,మే18: చినుకు పడిందంటే రైతులకే కాదు.. మరికొందరికి కూడా ఆనందమే. అక్కడి ప్రజలు వరుణుడి కరుణ కోసం రైతుల కంటే ఎక్కువగా ఎదురు చూస్తూ ఉంటారు. వరుణుడి రాక తమ జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని ఆశగా ఆకాశం వంక ఎదురు చూస్తూ ఉంటారు. చినుకు పడితే ఇక వారంతా రంగురాళ్ల వేటలో పడతారు. కర్నూలు జిల్లాతో పాటు దాని పరిసర ప్రాంత ప్రజలు. వారికి ఏమవసరం అంటే.. వజ్రాల దొరుకుతాయని ఓ నమ్మకం. గతంలోనూ ఇలా దొరికిన సందర్భాలు కోకొల్లలు. రెండు రోజులుగా తొలకరి జల్లులు కురవడంతో ఇక్కడి ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. వెంటనే కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరికి వెళ్లి వజ్రాల అన్వేషణను ప్రారంభించారు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :81 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 19-05-2024 | పేజీలు:4 వెల: 2.00


# మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం



హైదరాబాద్,మే18: ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్‌ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ పక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్‌ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.బరాజ్‌లోని బ్లాక్‌-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

# నేరం రుజువైతే ప్రజ్వలపై చర్యలు తీసుకోండి..



బెంగళూరు:కర్ణాటకలో జేడీఎస్ ఎంపీ, మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ (ప్రజ్వల్ రేవణ్ణ) సెక్స్ స్కాండల్ కేసు (కర్ణాటక సెక్స్ స్కాండల్ కేసు) దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు 92వ పుట్టినరోజు జరుపుకుంటున్న దేవెగౌడ (దేవెగౌడ) తన మనవడు ప్రజ్వల్‌పై వచ్చిన ప్రదర్శనల ఆరోపణలపై తొలిసారి స్పందించారు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే, మహిళ కిడ్నాప్‌పై ఆరోపణలు ఎదుర్కొంటున్న తన కుమారుడు జేడీఎస్ ఎమ్మెల్యే, హెచ్‌డీ రేవణ్ణపై తప్పుడు కేసులు పెట్టారని మాజీ ప్రధాని పాత్రధారులు.'ఈ కేసు కోర్టులో ఉన్నందున నేను మాట్లాడదల్చుకోలేదు. ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు వెళ్లిపోయాడు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోవడానికి మా నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు. బాధిత మహిళలకు న్యాయం జరగాలి. నష్ట పరిహారం అందించాలి. కానీ రేవణ్ణపై వచ్చిన ఆరోపణలపై ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి. ఈ కేసులను ఎలా సృష్టించారో చూడాలి. ఒకే కేసులో కొందరికి బెయిల్ ఇచ్చారు. రేవణ్ణ విషయంలో సోమవారం తీర్పు వెలువడే అవకాశం ఉంది' అని దేవె గౌడ అన్నారు.ఈ కేసు గురించి హెచ్‌డి కుమారస్వామి తమ కుటుంబం మొత్తం తరపున మాట్లాడారని దేవె గౌడ తెలిపారు. తమ కుటుంబం పరువు తీసేందుకు, రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు కనిపిస్తున్నాయి. ఈ కుట్రలో చాలా మంది ప్రమేయం ఉందని వారి పేర్లను ప్రస్తావించుకోలేదని దేవె గౌడ పేర్కొన్నారు. ఎవరి ప్రమేయం ఉన్నా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై చట్టం. 'దేవరాజే గౌడ ఏం మాట్లాడారో మీడియాలో చూశాం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కుమారస్వామి వీటన్నింటిపై చురుగ్గా చూస్తున్నారు. అన్ని విషయాలపై ఆయనే మాట్లాడతారు. ఈ సమయంలో నేను వ్యాఖ్యానించలేను' అని దేవె గౌడ అన్నారు.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,మే18: టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి – విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజనీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం



హైదరాబాద్/విజయవాడ,మే18: తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఃాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# రాముడంటే మాకూ ఇష్టమే.. ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ,కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని బీజేపీ చేస్తున్న ఆరోపణలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. రామ మందిరం ప్రారంభోత్సవానికి రాని వాళ్లంతా హిందువులు కానట్టేనా? అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆఖరి క్షణంలో రాముడిని తలుచుకుంటూ (హేరామ్) అంటూ కన్నుమూసిన గాంధీజీ అనుచరులమని అన్నారు.అలాంటి మమ్మల్ని హిందూ వ్యతిరేకులంటూ మోదీ ఆరోపించడం ఎంతవరకు కరెక్ట్ అని అడిగారు. ఈమేరకు రాయ్ బరేలీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.

హిందూ చాంపియన్లు ఏంచేశారు..?

తమని తాము హిందూ చాంపియన్లమని బీజేపీ వాళ్లు చెప్పుకుంటారని ప్రియాంక గుర్తుచేశారు. అలాంటి పార్టీ ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్‌లో చాలా గోశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, కొన్నిచోట్ల గోమాత కళేబరాలను కుక్కలు పీక్కుతింటున్నాయని ఆరోపించారు. హిందూ వ్యతిరేకులమని మోదీ ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్నపుడు గోశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తుచేశారు. పొదుపు సంఘాల మహిళల నుంచి ఆవు పేడను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిందని, తద్వారా వారిని గోవుల పెంపకం దిశగా ప్రోత్సహించిందని ప్రియాంక చెప్పారు.

రాయ్‌బరేలీతో అనుబంధం..

రాయ్ బరేలీ నుంచి పోటీ చేస్తున్న సోదరుడు రాహుల్ గాంధీని గెలిపించాలంటూ ప్రియాంక గాంధీ నిత్యం ప్రచారం చేస్తున్నారు. తమ నానమ్మ ఇందిరా గాంధీ, నాన్న రాజీవ్ గాంధీల కాలం నుంచే తమకు రాయ్ బరేలీతో గట్టి అనుబంధం ఉందని గుర్తుచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందాక రాహుల్ గాంధీ కూడా సంప్రదాయాలను పాటిస్తారని చెప్పుకొచ్చారు. ఇక, మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన రైట్ టు ఫుడ్ యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ చేస్తోందని చెప్పారు.

అగ్నివీర్ రద్దు చేస్తాం

అయితే, మోదీ మాత్రం ఈ క్రెడిట్ తనదే అన్నట్లు రేషన్ షాపుల్లో తన ఫొటో పెట్టుకుంటున్నాడని విమర్శించారు. యూపీలో నియామక పరీక్షల పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై జీఎస్టీని ఎత్తివేస్తామని, అగ్నివీర్ స్కీమ్‌ను రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# స్వాతి మలివాల్‌పై దాడి కేసు.. బిభవ్ కుమార్ అరెస్ట్



న్యూఢిల్లీ,ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసు (దాడి కేసు)లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ (అరవింద్ కేజ్రీవాల్) సహాయకుడు బిభవ్ కుమార్ (బిభవ్ కుమార్)ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సీఎం నివాసానికి వెళ్లిన పోలీసులు బిభవ్‌ను అదుపులోకి తీసుకుని వెనుక గేటు నుంచి తీసుకెళ్లారు. సీఎం నివాసంలో బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడంటూ స్వాతి మలివాల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్వాతి వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసిన రెండు రోజుల తర్వాత బిభవ్‌ను అరెస్ట్ చేశారు.సోమవారం నాడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేసినట్లు స్వాతి మలివాల్ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదులో స్వాతి మలివాల్ కీలకమైన వాటిని కలిగి ఉంది. 'నేను ముఖ్యమంత్రిని కలిసేందుకు వెళ్లినప్పుడు బిభవ్ కుమార్ నాపైకి ఒక్కసారిగా దూసుకొచ్చి ఏడెనిమిది సార్లు బలంగా కొట్టాడు. నన్ను లాగేయడంతో టేబుల్ కిందకు నా తల తగిలి పడిపోయాను. కావాలని నా చొక్కా పైకి లాగాడు. నా చొక్కా గుండీలు ఊడిపోయాయి. నా కడుపు, పొత్తి కడుపు, ఛాతిపై తన్నాడు. నేను పీరియడ్‌లో ఉన్నానని, నొప్పి భరించలేకపోతున్నానని చెప్పా వినకుండా దాడి చేశాడు.' అని స్వాతి ఫిర్యాదు చేశారు. మరోవైపు, సీఎం నివాసంలోకి అనధికారికంగా ప్రవేశించేందుకు మలివాల్ యత్నించారని, తనను దూషించారంటూ ఆమెపై బిభవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎన్నికల కంటే సినిమాలు చాలా ఈజీ

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ (కంగనా రనౌత్) హిమచల్ ప్రదేశ్‌లోని 'మండి' నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా కంగన పోటీ చేస్తున్నారు. అయితే ఈ ప్రచారానికి సంబంధించి తాజాగా ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టింది ఈ భామ.వరుస రోడ్‌షోలతో పాటు..ప్రజా సభలు, పార్టీ కార్యకర్తలతో సమావేశాలు.. పర్వత ప్రాంతాల్లో కష్టమైన రోడ్లపై ఒక్క రోజే 450 కిలోమీటర్ల ప్రయాణం.. నిద్రలేని రాత్రులు.. సమయానికి తీసుకోని భోజనం.. ఇవన్నీ చూసిన తర్వాత నాకో విషయం తెలిసింది. సినిమాల కంటే ఎన్నికల ప్రచారమే కష్టం.ఈ కష్టమైన పోరాటం ముందు సినిమా తీయడానికి పడే కష్టాలు ఒక జోక్ లాంటివి అంటూ రాసుకొచ్చింది.ఇక సినిమాల విషయానికి వస్తే.. కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' (ఎమర్జెన్సీ). దివ ంగత భారతప్రధా ని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన ఈ సినిమాలో ఇందిరా గాంధీగా కంగనా నటిస్తున్న విషయం. జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు చిత్రం ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రం జూన్ 14న విడుదల కావాల్సి ఉంది.కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్టు విడుదల.

## తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

ఖమ్మం,ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటేశ్వర్లు

# హనుమకొండ డిటిడిఓ ప్రేమకళ రెడ్డి అవినీతి

వరంగల్, గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నర్సింహారెడ్డికి మెమోరండం ఇవ్వడం జరిగింది. సందర్భంగా అజ్మీర వెంకట్ మాట్లాడుతూ హనుమకొండ జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమ కళ గత మూడు సంవత్సరాల క్రితం వచ్చినప్పటినుండి గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టించిందన్నారు. అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ దగ్గర నుండి మధ్యవర్తి ఒక వార్డెన్ ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. జనగామ హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఒక్కొక్క వార్డులకు రెండు మూడు హాస్టల్లో ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ వారి దగ్గర నుండి హాస్టల్ లో ప్రతినెల డైట్ బిల్స్ లో 20శాతం తీసుకొని పిల్లల హాజరు శాతం 100 వేసుకోండి అని వార్డెన్లకు చెపుతూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించినట్లు ఆరోపించారు. అలాంటి ప్రేమకళ పై ఏసీబీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా కొంతమంది వార్డెన్లను ప్రిన్సిపాల్ లను హనుమకొండ లో ఉన్న డి టి డి ఓ ఆఫీస్ లో ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారు. అన్ని అంశాలపై సమగ్రమైన విచారణ జరిపించాలని ప్రేమకళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. లేని పక్షంలో ఎన్ హెచ్ పి హెచ్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు ఆందోళనలు చేపడతామని హెచ్చరిక చేసారు.

# బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

హైదరాబాద్,రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వ స్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమనినారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని.. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే.. టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

# ఎవరి అంచనాలు వారివే

వరంగల్,వరంగల్ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న ముగ్గురూ కొత్త అబ్యర్థులే. వీరి భవితవ్యం జూన్ నాలుగున తేలనుంది. ఎవరు గెలుస్తారన్న దానిపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో 64.08 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఇక బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కూడా బిఆర్ఎస్ ఆశ్రమం నుంచి వచ్చినవారే కావడం విశేషం. కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బిఆర్ఎస్ నుంచి మారెపల్లి సుధీర్ కుమార్, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌లు పోటీపడ్డారు. వీరు ముగ్గురు కూడా బిఆర్ఎస్ నేతలు కావడం, ఎన్నికల ముందు కాంగ్రెస్, బిజెపిల్లో చేరి పోటీ చేయడంతో ఎన్నిక ఆసక్తిగా మారింది. మొత్తంగా సోమవారం పోలింగ్ ముగిసింది. దీంతో ఎవరికి వారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. మోడీ ఛరిస్మాతో గెలుస్తున్నామని ఆరూరి రమేశ్ ధీమాగా ఉన్నారు. అధికార్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య కూడా ఇదే ధీమాతో ఉన్నారు. కెసిఆర్ ఛరిష్మతో గెలుస్తానని సుధీర్ కుమార్ ధీమాగా ఉన్నారు. పోలింగ్‌కు సంబంధించి పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్‌తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంలను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని స్టాం÷-రగ్ రూంల్లో భద్రపర్చినట్లు ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం స్ట్రాంగ్‌రూంల వద్ద జనరల్ అబ్జర్వర్ బండారు స్వాగత్ రణ్వీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏఆర్వోలతో కలిసి స్ట్రాంగ్ రూంలకు సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్టాం÷-రగ్ రూముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపర్చినట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో అతి ఎక్కువ, అతి తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రాలు, ఈవీఎంలు, రిప్లేస్‌మెంట్ జరిగిన బూత్‌లను స్క్రూటినీ చేశామన్నారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో 68.86 శాతం పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన శాతం కూడా వెల్లడిస్తామన్నారు. ప్రతి స్టాం÷-రగ్ రూంకు ఒక గార్డ్ ఉంటారని, వారితో లాగ్‌బుక్ నిర్వహిస్తామని, స్టాం÷-రగ్‌రూం ఆవరణలోకి ఎవరినీ అనుమతించబోమన్నారు. అభ్యర్థులు వారి తరఫున వచ్చే ఏజెంట్లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి, స్టాం÷-రగ్‌రూంల సీసీ ఫుటేజీలను బిగ్ స్క్రీన్లపై ఏర్పాటు చేసి ప్రదర్శిస్తామన్నారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీలను చూడొచ్చన్నారు. పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించొచ్చన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఆయన స్టాం÷-రగ్ రూంలను పరిశీలించారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులతో సమీక్షించారు. మూడంచెల భద్రతతోపాటు ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# మోడీకి మెజారిటీ టెన్షన్..

హైదరాబాద్,లోక్‌సభ ఎన్నికల్లో 4 దశల పోలింగ్ ముగిసింది. ఐదో దశలో 8 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 49 స్థానాలకు మే 20న పోలింగ్ జరగనున్నది. ఇప్పటివరకు జరిగిన పోలింగ్‌ను బట్టి, స్థితిగతులను బట్టి బీజేపీ మెజారిటీ మార్క్ దూరంగా ఉన్నదని, చివరికి ఎన్డీఏ కూడా మెజారిటీ దక్కపోవచ్చునేది కొంతమంది రాజకీయ విశ్లేషకుల అంచనా.ఈ ఐదో దశ ఇండియా కూటమికి ముఖ్యంగా బీజేపీకి చాలా కీలకం. ఎందుకంటే బీహార్‌లో 5, జార?ండ్‌లో 3, మహారాష్ట్రలో 13, ఒడిషా 5, యూపీలో 14, పశ్చిమ బెంగాల్‌లో 7, జమ్ముకశ్మీర్, లద్దాక్‌లలో ఒక్కో స్థానంలో ప్రజలు ఏ కూటమి వైపు ఉండబోతున్నరనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు జరిగిన పోలింగ్ దశలపై ధీమా వ్యక్తం చేస్తూనే.. బీజేజీ 370 మార్క్ దాటుంది అంటూనే%ౌ% ఎన్డీఏకు 400 సీట్లు ఖాయం అంటూనే కమలనాథుల్లో కలవరం మొదలైంది. ప్రధాని సహా, ఆ పార్టీ జాతీయ నేతల స్వరం మారుతున్నది.

కీలకమైన 'మహా' ఓటర్లు ఎటువైపు?

దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించే మహారాష్ట్రలో గత లోకసభ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కూటమి ఏకంగా 41/ 48 సీట్లను గెలుచుకున్నది. ఇందులో బీజేపీనే సొంతంగా 23 చోట్ల విజయకేతం ఎగురవేసింది. అయితే మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం కూలిపోవడమే కాదు, లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు శివసేన, ఎన్సీపీలో సంక్షోభం నెలకొన్నది. ఇక్కడ ఉన్న 48 స్థానాలకు గాను నాలుగు విడతల్లో 35 సీట్లకు పోలింగ్ ముగిసింది.మిగిలిన 13 స్థానాలకు ఐదో దశలో పోలింగ్ జరగనున్నది. ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్‌పవార్ నేతృత్వంలోని (ఎస్పీ)లను ప్రధాని నకిలీవిగా పేర్కొన్నారు. ఈ ఎన్నికల తర్వాత శివసేన, ఎన్సీపీలలో నకిలీవి ఏవో, అసలు పార్టీలు ఏవో ప్రజలు తేల్చనున్నారు. ప్రధాని వ్యాఖ్యలు చూస్తుంటే ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లపై విశ్వాసం లేనట్టుగానే కనిపిస్తున్నది. ఎందుకంటే అక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ, శిండే, అజిత్ పవార్ ల కూటమే. తమదే అసలైన కూటమి అన్న ఆ నేతలిద్దరూ ఇప్పుడు ప్రధాని ఛరిష్మాపైనే ఆధారపడే పరిస్థితి వచ్చిందంటున్నారు. శివసేన, ఎన్సీపీలో పార్టీల్లో చీలిక తర్వాత ఉద్ధవ్, శరద్ పవార్‌పై ప్రజల్లో సానుభూతి పెరిగింది అని నాలుగు దశల పోలింగ్ సరళిని బట్టి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అలాగే ఈ తుది అంకంలో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్ ముంబై నార్త్ నుంచి, మరో కేంద్ర మంత్రి కపిలప్ పాటి భీవండి, కల్యాణ్ నుంచి సీఎం ఏక్‌నాథ్ శిండే కుమారుడు శ్రీకాంత్ షిండే, ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్ బరిలో ఉన్నారు. అందుకే ప్రధాని చివరి దశ పోలింగ్‌లో అయినా తన పట్టును నిలుపుకోవడం కోసం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉద్ధవ్, పవార్‌లపై తీవ్ర విమర్శలు చేశారని అంటున్నారు.

ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం

2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో మోడీ హవా ముందు కాంగ్రెస్ పార్టీనే తక్కువ సీట్లకే పరిమితం కావడం, ప్రాంతీయపార్టీల ఉనికి ప్రశ్నార్థమైంది. ప్రాంతీయపార్టీల్లో ఎక్కువ శాతం ఉద్యమాలు, స్థానిక రాజకీయ సమీకరణాల ఆధారంగా పుట్టుకొచ్చినవే. అలాంటి పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని నిలువరించినా, లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి మోడీని ఎదుర్కోవడంలో విఫలమయ్యాయి. పదేళ్లపాటు సుప్తచేతనావస్థలో ఉన్న ఆ పార్టీలలో యూపీలో ఎస్పీ, బీహార్‌లో ఆర్జేడీ, జార?ండ్‌లో జేఎంఎం, ఢిల్లీ, పంజాబ్‌లలో ఆప్‌లు బాగా పుంజుకున్నాయి. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమిలో ఉండటం, బీజేపీని ఎదుర్కోవడానికి కలిసికట్టుగా సాగుతుండటం కలిసి వచ్చే అంశం అంటున్నారు.లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై విభేదాలు తలెత్తి బెంగాల్‌లో ఒంటరిగా బరిలోకి దిగిన తృణమూల్ అధినేత్రి మాట మార్చారు. జాతీయస్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమిలో తాను ముమ్మాటికీ భాగస్వామినేనని, ఇండియా కూటమిలో మేము భాగమే అన్నారు. అలాగే ఇండియా కూటమికి బైటి నుంచి మద్దతు ఇస్తామని ప్రకటించారు. అబ్‌కీ బార్, 400 పార్ అనే నినదిస్తున్న బీజేపీకి ఇది మింగుడు పడని అంశం. ఎందుకంటే 400 సీట్లు బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నది రాజ్యాంగాన్ని



మార్చడానికేనని, మోడీ మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ప్రస్తుతం ఉన్న రక్షణలు, హక్కులు ఉండని విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ప్రాంతీయపార్టీలు, కాంగ్రెస్‌పార్టీ ఈ అంశాన్నే ప్రధానంగా ప్రచారం చేస్తున్నాయి.దీంతో ఇబ్బందిపడుతున్న బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చబోమంటూ కండనలు, వివరణలు ఇస్తున్నారు. చివరికి మత ప్రాతిపదిక రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న మోడీ కొంత స్వరం మార్చి తాను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయనని, తనకు ఎంతో మంది ముస్లిం స్నేహితులున్నారని, చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండుగను నిర్వహించే వాళ్లమని, సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ బలంగా నమ్ముతానని జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇదంతా యూపీ, బీహార్, మహారాష్ట్ర, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఆ సామాజిక వర్గ ఓటర్ల ప్రభావం ఉంటుందని, దీనివల్ల బీజేపీకి నష్టం జరుగుతుందనే గ్రహించే మోడీ స్వరం మార్చారని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఆ నాలుగు రాష్ట్రాల్లో సిట్టింగ్ స్థానాలైనా నిలబెట్టుకుంటుందా?

యూపీలో కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీ చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ, కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు చేసుకుని కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాయి. రెండు పార్టీల కార్యకర్తలు, నేతలు స్వమన్వయంతో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తున్నారు. గత ఎన్నికల్లో 80 స్థానాలకు గాను 62 చోట్ల గెలిచిన బీజేపీకి ఎస్పీ-కాంగ్రెస్ కూటమి సవాల్ విసురుతున్నది. జైలు నుంచి విడుదలైన తర్వాత కేజ్రీవాల్ కూడా ఢిల్లీ, యూపీలలో ప్రచారం చేస్తున్నారు. ఇది మోడీకి మింగుడు పడని అంశం. అందుకే ఆయన మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని, ఆయన బెయిల్ వచ్చారని, మళ్లీ జైలుకు వెళ్లాల్సిందేనని అమిత్ షా సహా ఆపార్టీ నేతలు వ్యాఖ్యనిస్తున్నారు.ఈడీ కూడా కేజ్రీవాల్ బెయిల్‌ను రద్దు చేయాలన్న వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీన్నిబట్టి ఇండియా కూటమి పట్ల ఎంత కలవరానికి గురవుతున్నారో తెలుస్తోంది. యూపీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని జూన్ 4 తర్వాత ఇండియా కూటమి ముక్క చెక్కలు అవుతుందని, యువరాజులు (అఖిలేష్, రాహుల్‌లను ఉద్దేశించి) వేసవి విడిది పేరుతో విదేశాలకు వెళ్లిపోతారని ఎద్దేవా చేస్తున్నారు. ఐదు, ఆరు, ఏడు దశల్లో యూపీలో (14-14-13) 41 స్థానాలకు, బీహార్‌లో (5-8-8) 21 స్థానాలకు, బెంగాల్‌లో (7o8o9) 24, ఒడిషాలో ( 5-6-6) 17 పోలింగ్ జరగనున్నది. ఇక్కడ గతంలో గెలుచుకున్న స్థానాలను నిలబెట్టుకోవడం కోసమే కమలనాథులు తీవ్రంగా కష్టపడుతున్నారు.బీజేపీ 2019లో సొంతంగా గెలుచుకున్న 303 స్థానాలు గణనీయంగా తగ్గుతాయని, మెజారిటీ మార్క్‌ను చేరుకోలేదని, ఎన్డీఏ కూటమిని కలుపుకున్న కష్టమే అనే అభిప్రాయం వ్యక్తమౌతున్నది. ఈ నేపథ్యంలో తదుపరి దశల్లో మే 20, మే 25, జూన్ 1న జరిగే (49-57-57) 163 స్థానాల్లో ఎక్కువ సీట్లను దక్కించుకుంటేనే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యకు బీజేపీ చేరువ అయ్యే అవకాశం ఉన్నదనే రాజకీయ విశ్లేషకుల భావిస్తున్నారు. అందుకే మోడీ సహా ఆ పార్టీ జాతీయ నేతలు చివరి దశల పోలింగ్‌లలో కాంగ్రెస్, ప్రాంతీయపార్టీలను టార్గెట్ చేస్తూ ఓటర్లను భయపెట్టే వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. బీజేపీ నేతలు వేస్తున్న ఈ ఫీట్లు ఎంత వరకు ఫలిస్తాయన్నది జూన్ 4న తేలుతుంది.

# నా బిడ్డను మీకు అప్పగిస్తున్నా




రాయబరేలీ: రాయబరేలీ ప్రజల ప్రేమ కారణంగా తాను ఒంటరిగా ఉన్నాననే భావన ఎప్పుడూ కలగలేదని సోనియాగాంధీ అన్నారు. 'ఈరోజు నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా. అతన్ని ఆదరించండి. నన్ను ఎలా ఆదరించారో అలా నా బిడ్డని కూడా గుండెల్లో పెట్టుకోండి. రాహుల్ మీ ఆశలను వమ్ము చేయడు' అంటూ సోనియా భావోద్వేగానికి గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ తన కుటుంబం లాంటిదని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి సోనియాగాంధీ రాయబరేలీలో శుక్రవారం నాడు ప్రసంగించారు. సోనియాగాంధీతో పాటు ఆయన కుమారుడు, రాయబరేలీ కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంకగాంధీ కూడా ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనియా మాట్లాడుతూ రాయబరేలీతో తనకు, తన కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. 'చాలా కాలం తర్వాత మీ మధ్యకు రాగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఎంపీగా మీకు సేవలందించే అవకాశం నాకు కలిగించారు. నా జీవితంలో ఎప్పటికీ దీన్ని మరిచిపోలేను.గత వందేండ్లుగా ఈ గడ్డతో మా కుటుంబ అనుబంధం వేళ్లూనుకుని ఉంది. ఈ అనుబంధం గంగాజలంలా స్వచ్ఛమైనది. అవధ్, రాయబరేలీలో రైతుల ఆందోళనతో ఈ అనుబంధం మొదలైంది' అని సోనియా గాంధీ పేర్కొన్నారు. రాయబరేలీ ప్రజలు, మాజీ ప్రధాని, కీర్తిశేషులు ఇందిరా గాంధీ ద్వారా తాను నేర్చుకున్న పాఠాలే తన పిల్లలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి నేర్పానని చెప్పారు. రాయబరేలీ ప్రజలకు ఇందిరాగాంధీ హృదయంలో ప్రత్యేక స్థానం ఉండేదని, ఆమె పనితీరును తాను చాలా దగ్గర నుంచి పరిశీలించానని, ఇక్కడి ప్రజలంటే ఆమెకు ఎనలేని అభిమానం ఉండేదని అన్నారు.రాహుల్ గాంధీ ప్రస్తుతం పోటీ చేస్తున్న రాయబరేలీ నియోజకవర్గానికి సోనియాగాంధీ 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. ఈ సారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యా రు.ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలీలో పోలింగ్ జరుగనుంది.

# బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

వరంగల్,వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులను అక్కున చేర్చుకొని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రత విభాగం అడిషినల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షీకాగోయెల్ ప్రశంస పత్రాలను జారీచేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందికి దీనిని అందజేసారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు శిక్షలు పడటంలో భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని, ఈ కేంద్రం సిబ్బంది ఇప్పటి వరకు 24కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతో పాటు నిందితులకు కోర్టు శిక్షలు విధించడంలో కీలకంగా నిలిచారు. అలాగే 335 బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలను పరిహారం క్రింద అందజేయడంతో పాటు మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల16 వేల రూపాయలను పరిహారాన్ని జిల్లా లీగల్ సర్వీస్ అథారీటి అందజేసారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్‌పెక్టర్ సువర్ణ, ఎస్.ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత,రజిత,పవిత్ర, మౌనిక వున్నారు.

# బ్లడ్ పెషర్ సైలెంట్ కిల్లర్

హైదరాబాద్, మే 17ను ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా గుర్తించబడింది. 2006 నుండి ప్రపంచ రక్తపోటు దినంగా పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలను సూచిస్తున్నారు. హైపర్‌టెన్షన్ మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన కల్పించడానికి ఇది ఎంతగానో దోహదపడుతోంది. రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండన్న వైద్యుల సూచనలు పాటిస్తే మంచిది. ఆరోగ్యవంతుడైన మానవుని సాధారణ రక్తపీడనం (బిపి) 120/80 ఉండాలి. ఇది 140/90 కంటే ఎక్కువైతే అధిక రక్తపోటు లేదా అధిక రక్తపీడనం హై బిపి గాను, 90/60 కంటే తక్కువైతే అల్ప రక్తపోటు లేదా అల్ప రక్తపీడనం లో బిపి)గాను అంటారు. ఈ రెండు ప్రమాదకరమైనవే. దీనిలో 120 అనేది సిస్టోలిక్ పీడనాన్ని, 80 అనేది దయాస్టోలిక్ పీడనాన్ని తెలియజేస్తుంది.హృదయం సంకోచాన్ని సిస్టోల్ అంటారు. హృదయం సడలికను దయాస్టోల్ అంటారు. రక్తపోటు వ్యాధి లక్షణాలు ఎట్టిపరిస్థితుల్లోను బయటపడవు. కాబట్టి దీనిని నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు. హైపర్‌టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెజర్ అనేది సైలెంట్ కిల్లర్. శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, హైపర్‌టెన్షన్ మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది, స్ట్రోక్‌లు, తదుపరి పక్షవాతం ఏర్పడవచ్చు, జఠరికల విస్తరణకు దారితీయవచ్చు. రెటీనాపై కూడా ప్రభావం చూపుతుంది. భారతదేశంలో, కార్డియోవాస్కులర్ డిసీజ్ మరణానికి ప్రధాన కారణం, అధిక రక్తపోటు కారణం. భారతీయ జనాభాలో హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2005లో 20.6 శాతం భారతీయ పురుషులు మరియు 20.9శాతం భారతీయ స్త్రీలు బాధపడుతున్నారని అంచనా వేయబడింది. ఈ సంఖ్య 22.9 నాటికి భారతీయ పురుషులు, స్త్రీలలో 23.6 మరియు 2025కి పెరుగుతుందని అంచనా వేయబడింది. చికిత్స పొందిన రోగులలో 25.6శాతం మంది మాత్రమే వారి బిపి నియంత్రణలో ఉండటం ఆందోళనకు అత్యంత ముఖ్యమైన కారణం. అవగాహన లేకపోవడమే అత్యంత ముఖ్యమైన ప్రమాదం. వివిధ మందులను టైట్రేట్ చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచడం నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఇది హైపర్‌టెన్షన్ హైపర్‌టెన్షన్ కారణంగా భవిష్యత్తులో సంభవించే ఏదైనా తీవ్రమైన వ్యాధులను ముందస్తుగా నిరోధిస్తుంది.

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

గుంటూరు,శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి అలభ్యత కారణంగా ఈ విధానం మంచి ఫలితాలు ఇస్తుందని చెబుతున్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# మార్కెట్ విలువల సవరణ

హైదరాబాద్ : రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులతో పని చేయించారు సిఎం రేవంత్‌రెడ్డి. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలని సూచించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పె రిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహారించాలన్నారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. వచ్చినఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి కొన్ని శాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించాలని ఆయా శాఖల అధికారులు అప్రమత్తం చేశారు. బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతినెలా టార్గెట్‌ను నిర్ధేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేసేందుకు అధికారులను సిఎం రేవంత్ స్వాధీనం చేసుకున్నారు.

జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలి

. జీఎస్టీ ఆదాయాన్ని పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ విజిట్‌ను అధికారులు చేయాలని, ఆడిటింగ్ నిరంతరం జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని నిర్ణయించిన సిఎం రేవంత్. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదని, జీఎస్టీ రిటర్న్ పేరుతో వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహారించాలని అధికారులను రేవంత్ హెచ్చరించారు.

స్టాంపులు, శాఖా ఆదాయం ఎందుకు తగ్గింది..?

గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగిన లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగడానికి కారణాలపై సిఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సిఎం.హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ, అదే స్థాయిలో ఆదాయం రాబడుల్లో స్టాంపులు, కాంట్రాక్ట్ శాఖ ద్వారా వచ్చే ఎందుకు పెరగలేదని ఈ సందర్భంగా సిఎం రేవంత్ అధికారులను ప్రశ్నించారు. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ, విక్రయాల ధరలకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమని అధికారులు సిఎంతో పేర్కొన్నారు.

ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి

%గత ప్రభుత్వం 2021లో భూముల విలువ, ఫోటో ఛార్జీలను పెంచిందని, ఇప్పటికీ చాలాచోట్ల భూముల విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందని అధికారులు సిఎం రేవంత్‌తో పేర్కొన్నారు.

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు



ఆదిలాబాద్,ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అక్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. అధికారుల కన్నుగప్పి స్మగ్లర్లు ఎల్లలు దాటిస్తున్నారు జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే స్మగ్లర్లు అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణుల ను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడంతో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

# కాశ్మీర్‌లో రాజకీయ డ్రామాలను కట్టిపెట్టాలి



న్యూఢిల్లీ, బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడడం లేదు. ఎందుకంటే 370 ముసుగులో రాచరికం అనుభవించిన నేతలు ఇప్పుడు అక్కడ ప్రజలు స్వే÷-ఛా వాయువులు పీల్చుకోవడం జీర్ణించుకోవడం లేదు. అందరు కాకున్నా కొందరికి ఈ చర్య గిట్టుబాటు కాని వ్యయహారంగా కూడా ఉంది. అలాగే ఏకపక్ష రాజకీయం లేకుండా చేసింది. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచు కోవాలి. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండ పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెదధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చింది. అలాగే మెల్లగా ఇక్కడినుంచి తరలి వెళ్లిన వారు కూడా వచ్చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఉగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరిం చడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు.

# రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !



న్యూఢిల్లి, జకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నా హజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్దతిని మార్చుకోలేదు. తన సిద్దాంతానికి విరుద్దంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెళ్లారు. అంతకుముందు ఇడి విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసు కున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి. మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు వచ్చే నెల ఒకటో తేదీ వరకు పలు రకాల షరతులతో న్యాయమూర్తులు ఈ బెయిల్ మంజూరు చేశారు. అయితే, సుప్రీంకోర్టు కేజీవ్రాల్ ని ప్రత్యేకంగా చూసిందని అమిత్ షా వ్యాఖ్యానించడం ఆశ్చర్యానికి గురిచేసింది. దేశానికి హోంశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న నాయకుడు సుప్రీం ఆదేశాలను తప్పుపట్టే విధంగా మాట్లాడడం సమంజసం కాదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం కేసులో కొన్ని నెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, తెర వెనుక రాజకీయ ఎత్తుగడలు దేశ ప్రజలకు తెలియని విషయం కాదని న్యాయ, రాజకీయ రంగ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో కేజీవ్రాల్‌కు బెయిలు రావడంపై అమిత్ షాకు మింగుడు పడడం లేదనీ, అందుకే ఆయన అసహనాన్ని సుప్రీం కోర్టు తీర్పు పై వెళ్లగక్కుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఆప్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక అమిత్ షా సహనం కోల్పోయి మాట్లాడడం కేవలం అధికార అండతో బెదిరించడమే అనే విమర్శలూ వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఇలా కోర్టు అనుమతులు, ఆదేశాలు, తీర్పుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొని న్యాయవ్యవస్థను చులకన పరిచే విధంగా మాట్లాడితే సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. అయితే ..ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన విషయంలో తామేమీ ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 'ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఇవ్వలేదు. ఏది న్యాయసమ్మతమని భావించామో దానిని మేం మా తీర్పులో స్పష్టం చేశాం' అని తెలిపింది. తాత్కాలిక బెయిల్ అంశంలో కేజీవ్రాల్‌కు కోర్టు ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చిందని దేశంలో పలువురు భావిస్తున్నారంటూ కేంద్ర హోంమంత్రి, బీజేపీ కీలకనేత అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ విధంగా స్పందించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ తనను అరెస్టు చేయటాన్ని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దింపకర్‌దత్తాలతో ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేజీవ్రాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అమిత్‌షా పేరు ప్రస్తావించకుండా ఆయన చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము ఆ అంశంలోకి వెళ్లదల్చుకోలేదని చెబుతూనే, ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపింది. అయితే, తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను తాము స్వాగతిస్తామని ధర్మాసనం పేర్కొనటం విశేషం. సుప్రీం కేజీవ్రాల్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదు. కేవలం తాత్కాలిక బెయిల్ మాత్రమే ఇచ్చింది. అదికూడా కేసులో ఉన్న మెరిట్స్‌ను పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకుంది. దీనిపై రాజకీయాలు ఎలా ఉన్నా సుప్రీం నిర్ణయాన్ని తప్పుపట్టరాదు. అది అమిత్ షా కావచ్చు..మరెవరైనా కావచ్చు...ఇది గమనించాలి.


# అధికారుల ఉదాసీనతతో వాల్టాకు తూట్లు



నిజామాబాద్, వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడు తున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమిపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు.అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవ్వుతున్న రిగ్గులను అధికారులు సీజ్‌చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు.

పర్యావరణం, భూగర్భజలా లు, సహజవృక్షసంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నా యి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబంధనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గొను ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

# సంక్షేమంలో కెసిఆర్ బాటలు వేశారు



మహబూబాబాద్, రైతు సంక్షేమంలో కేవలం కెసిఆర్ మాత్రమే ఆచరించి చూపారని మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీల విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన కెసిఆర్ మాత్రమే తెలంగాణకు అండగా నిలిచారని అన్నారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారంతా ఆనందంగా ఉండేలా చేసిందని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మళ్లీ ఎంపి ఎన్నికల్లో సత్తా చాటబోతున్నామని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతో వర్షాలు సమృద్ధిగా కురువడం లేదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే అందరూ మొక్కలు నాటడమే మార్గమని హరితహారం కొనసాగించామని అన్నారు. రైతులు వర్షంపై ఆధారపడి పంటలు పండిస్తారని వానలు కురవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

# ఇండియా సర్కారుకు టీడీపీ జై కొడితే..? జనసేన సంగతేంటో?



అమరావతి,దేశంలో రాజకీయ గాలి మారుతోంది. కాస్త కాంగ్రెస్ వైపు మళుతోంది. ఇండియా కూటమి పక్షాలూ ఎక్కడికక్కడ బీజేపీకి దీటుగా నిలుస్తున్నాయి. అటు పదేళ్ల మోదీ పాలనపై సానుకూలత ఏమీ లేదు. దీంతో కాషాయ పార్టీకి ఎదురీత తప్పడం లేదు. మొత్తమ్మీద బీజేపీకి 200 ఎంపీ సీట్లు కూడా సాధించకుంటే ఆ పార్టీ ఆధ్వర్యంలోని కూటమని ఎన్డీఏ నుంచి కొన్నిపార్టీలు బయటకు వస్తాయని చెప్పొచ్చు. ఇలాంటి పార్టీలు బీజేపీ మీద ప్రేమనో, నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడంతోనో పొత్తు పెట్టుకోలేదు. నయానో, భయానో, కేసుల బూచితోనో, హిందూత్వ ఆలోచనతోనో కేంద్రంలో అధికారంలో ఉన్నందున ఎన్నికల సమయంలో ఉపయోగం అని ఊహించో బీజేపీతో చేతులు కలిపి పోటీ చేసిన పార్టీలు చాలా ఉన్నాయి. ఇలాంటివాటిలో ఏపీలో టీడీపీ ముందు వరుసలో ఉంటుందని చెప్పక తప్పదు.

మెజారిటీ రాకుంటే తన దారి తనదే

ఏపీలో వైసీపీ ప్రభుత్వాన్ని కట్టడి చేయాలంటే కేంద్రంలోని మోదీ సర్కారుకు అండ కీలకమని భావించే టీడీపీ పెద్దగా ఇష్టం లేకున్నా.. ఈ ఎన్నికల్లో పొత్తు పెట్టుకుందనేది అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీలో టీడీపీ 144, జనసేన 21, బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో, ఎంపీ సీట్లలో టీడీపీ 17, బీజేపీ 6, జనసేన 2 చోట్ల పోటీ చేశాయి. ఇక కేంద్రంలో ఈసారి గాలి మారి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి గనుక అధిక సంఖ్యలో సీట్లు సాధిస్తే.. చంద్రబాబు మద్దతు కీలకమైన పరిస్థితి తలెత్తితే ఏంటనేది ఊహించవచ్చు. ఇలాంటి సందర్భంలో బాబు రాష్ట్ర ప్రయోజనాల రీత్యా వ్యవహరించాల్సిన అవసరం వస్తుంది. కేంద్రంతో సఖ్యంగా ఉంటేనే అమరావతి రాజధాని పూర్తి సహా అనేక పనులు మంజూరుకు చాన్సుంటుంది. దీంతో చంద్రబాబు కనీసం ఇండియా కూటమికి బయటినుంచి అయినా మద్దతు ఇస్తారని అనుకోవచ్చు.

జన సేన సంగతి..?

టీడీపీ ఏపీలోనూ సొంతంగా మెజారిటీ సాధించే సంఖ్యలో పోటీ చేసింది. వందకు పైగా అసెంబ్లీ సీట్లు గెలిస్తే ఇది సాధ్యమే. ఇక కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితుల్లో జనసేనతో ఎలా వ్యవహరిస్తుందన్నది కీలకం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎట్ పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ వాసన కూడా సహించని మనిషి. అయితే, ఎన్నికల తర్వాత వాతావరణం కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండి.. టీడీపీ కూడా అటు వెళ్తే ఏం జరుగుతుందనేది ఆసక్తికరం. అప్పుడు జనసేనను అనివార్యంగానే అయినా వదులుకోవాల్సిన పరిస్థితి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com